# క్రైం కౌంటర్

ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం  తెలుగు దిన పత్రిక

సంపుటి : 01  సంచిక : 46  ప్రకాశం, శనివారం 15- 11 - 2025  పేజిలు : 4  వెల. 2 /-



రిపోర్టర్లు కావలెను

క్రైం కౌంటర్

తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో

- జిల్లా బ్యూరోలు
- జిల్లా ఇన్‌చార్జీలు
- నియోజక వర్గ ఇన్‌చార్జీలు

కావలెను.

సంప్రదించవలసిన మా ఫోన్ నంబరు

98497 07349


## విద్యార్థులు కష్టపడి చదవాలి.. హెచ్ఎం నరసింహమూర్తి



**క్రైమ్ కౌంటర్ ప్రతినిధి టి.నాగ బ్రహ్మం కందుకూరు రూరల్**,గ్రంథాలయవారోత్సవాలలోభాగంగా జెడ్ పి హెచ్ స్కూల్ హెచ్ఎం ఎం నరసింహమూర్తి వారోత్సవాలను జ్యోతి ప్రజ్వలన కార్యక్రమం శుక్రవారంనిర్వహించారు .తదుపరి నెహ్రూ చిత్రపటంనకు పూలమాల అలంకరించి విద్యార్థులకు శుభాకాంక్షలను తెలిపారు. విద్యార్థులు గ్రంథాలయ వారోత్సవాలు పోటీలలో పాల్గొనాలని ప్రతి ఆదివారం పుస్తక పఠనం చేయాలని ప్రభుత్వాలు నిర్వహించు గ్రంథాలయ వారోత్సవాలు విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని వివరించారు .ఈ కార్యక్రమంలో హెచ్ఎం నరసింహమూర్తి గ్రంథ పాలకురాలు పి.నాగరజని, పాఠకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఎంపీ మాగుంటను కలిసిన ప్రతినిధులు



**ఒంగోలు క్రైమ్ కౌంటర్ ప్రతినిధి**,గృహ , పట్టణ వ్యవహారాల కమిటీ సమావేశం శుక్రవారం జరిగింది. ముంబయి ఎయిర్ పోర్ట్ లో కమిటీ ఛైర్మన్, ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి కు కమిటీ ప్రతినిధులు స్వాగతమును శుక్రవారం పలికారు.

## కాణిపాకం వరసిద్ధి వినాయక సన్నిధిలో..
## యారవ రమ శ్రీనివాస్(కనిగిరి ఏ ఎమ్ సి ఛైర్మన్)



**పామూరు, నవంబర్ 14, క్రైం కౌంటర్** కానిపాకం లో వెలిసియున్న వరసిద్ధి వినాయకుడిని కనిగిరి ఏ ఎం సీ ఛైర్మన్ యారవ రమాశ్రీనివాస్ దర్శించుకొని స్వామివారి ఆశీస్సులు పొందారు. అనంతరం ఆలయ అర్చకులు స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. వీరి వెంట మనోజ్ కుమార్ తదితరులు ఉన్నారు.

## ప్రకాశం జిల్లా ఎస్పీ శ్రీ వి.హర్షవర్ధన్ రాజు ఐపీఎస్., ఆదేశాలతో మార్కాపురం సబ్ డివిజన్ లో రాక్సీ పోలీసు డాగ్ తో తనిఖీలు చేసిన పోలీసు పోలీస్ అధికారులు మరియు సిబ్బంది.

**క్రైమ్ కౌంటర్ న్యూస్...ప్రకాశం జిల్లా .....** మార్కాపురంలోని ఆర్టీసీ బస్టాండ్ , రైల్వే స్టేషన్, కంభం బస్టాండ్ సెంటర్, దోర్నాల బస్టాండ్ సెంటర్ తో పాటు చెన్నకేశవ స్వామి టెంపుల్ , %ూ.నా.జశీశ్రీశీఅఎ%, పరిసర ప్రాంతాలలో రాక్సీ డాగ్ తో విస్తృతంగా పోలీసు సిబ్బంది తనిఖీలు నిర్వహించడం జరిగినది. బస్టాండ్ లోపల ప్రదేశం లో ప్రయాణీకుల బ్యాగులను తనిఖీలు చేశారు. అంతేకాకుండా అనుమానం వచ్చిన ప్రయాణికుల బ్యాగ్ లను ఒపెన్ చేయించి తనిఖీలు చేశారు.

ప్రయాణికులను కూడా తనిఖీలు చేయడం తోపాటు అనుమానం వచ్చిన ప్రయాణికుల అధార్ కార్డు పైన అడ్రస్ ను పరిశీలించి వారి వివరాలు అడిగి తెలుసుకున్నారు.

మరోవైపు బస్టాండు బయట గుమ్మి కూడి ఉన్న యువకుల వద్ద నుండి అక్కడ నుండి పంపి వేయడం జరిగింది.

ఇదిలా ఉంటే బస్టాండ్ లో ఉన్న పార్సిలు సర్వీసు సెంటర్ ను తనిఖీ చేశారు. పోలీసు నిబంధనలకు విరుద్ధంగా వచ్చే... పార్సిలను తీసుకొవద్దని.. అలాంటి మీ దృష్టికి వస్తే.. వేంటనే స్థానిక పోలీసు వారికి సమాచారం ఇవ్వాలని అక్కడ ఉన్న సిబ్బందికి సూచించడం జరిగినది.

మరోవైపు సమీపంలో ఉన్న చెన్నకేశవ స్వామి ఆలయం వద్ద పరిసర ప్రాంతాలను రాక్సీ డాగ్ తో జల్లడ పట్టారు.

దేవాలయాల పరిసరాలలో అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడిన వారిపై చర్యలు తప్పవంటూ.. హెచ్చరించారు. మార్కెట్ సెంటర్ లోని ప్రాంతంలోని పరిసరాలను పూర్తిగా పరిశీలించడం జరిగింది. అక్కడ ఉన్న ప్రజలతో వారు ఇంట్రాక్ట్ అయ్యారు.

ఇతర ప్రాంతాల నుండి అనేక మంది మార్కెట్ సెంటర్ కు వివిధ పనులపై వస్తుంటారని ప్రతి ఒక్కరూ... మర్యాదగా వ్యవహరించాలన్నారు.

రైల్వేస్టేషన్ పరిసర ప్రాంతంలో రాక్సీ డాగ్ తో తనిఖీలు చేసి ప్రయాణికుల బ్యాగ్ లను తనిఖీలు చేశారు.

మార్కాపురం ప్రాంతంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన భద్రత ఎర్పట్లు చేస్తున్నామని పోలీసు సిబ్బంది అన్నారు.



ఈ తనిఖీలు లో మార్కాపురం ఇన్స్పెక్టర్. సుబ్బారావు, మార్కాపురం రూరల్ ఎస్సై అంకమ్మరావు, డాగ్ హ్యాండ్లర్ వెంకటేశ్వర్లు మరియు సిబ్బంది పాల్గొన్నారు....

## సుంకేసుల ఎస్సి పాలెం అంగన్వాడీ స్కూల్ ఘనంగా చిల్డ్రన్స్ డే వేడుకలు



**క్రైమ్ కౌంటర్ న్యూస్.....ప్రకాశం జిల్లా....** పెద్దారవీడు మండలం సుంకేసుల గ్రామం ఎస్సీ పాలెం అంగన్వాడి స్కూల్లో శుక్రవారం చిల్డ్రన్స్ డే వేడుకలు మరియు నెహ్రూ కి పాలాభిషేకం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిధులుగ అంగన్వాడీ టీచర్ లు భూతపాటి భారతి, గుడ్డెపోగు కొండమ్మ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్ భూతపాటి భారతి మాట్లాడుతూ పిల్లలకు ముందుగ భారత ప్రథమ ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఆయన సేవలను గుర్తు చేసుకుని నివాళులర్పించారు. అంగన్వాడీ స్కూల్ పిల్లలతో వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. మన జీవితంలో బాల్యదశ అద్భుతమైంది. బాల్యం భగవంతుడు ఇచ్చిన వరమనే చెప్పాలి. పిల్లల మనసులు విరిసీ విరియని పువ్వులంత స్వచ్ఛంగా ఉంటాయి. మన దేశంలో మాత్రం జవహరల్ లాల్ నెహ్రూ పుట్టినరోజున అయిన నవంబర్ 14న దేశమంతా బాలల దినోత్సవం ( చిల్డ్రన్స్ డే ) వేడుకగా నిర్వహించుకుంటారు. నెహ్రూకు పిల్లలంతో అనుబంధం ఎక్కువ. ఆయన ఎక్కడికి వెళ్లినా ఆయన కళ్లు వెతికేది పిల్లల కోసమే. అందుకే నెహ్రూకు 'చాచా నెహ్రూ' అనే పేరు వచ్చ

## అట్టహాసంగా వాటర్ బాటిల్ కొంజేటి వెంకటేశ్వర్లు పుట్టినరోజు వేడుక....

### నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలి....



**క్రైమ్ కౌంటర్ న్యూస్.... ప్రకాశం జిల్లా...** ప్రముఖ వాటర్ బాటిల్ ఎన్ రిచ్ ఏరియా సేల్స్ మేనేజర్ కొంజేటి వెంకటేశ్వర్లు పుట్టినరోజు వేడుకలు పట్టణం లోని అతిథి గ్రాండ్ హెూటల్ నందు మాజీ డి ఆర్ యు సి సి మెంబర్,ఎన్ రిచ్ వాటర్ మార్కాపూర్ నియోజకవర్గ డిస్ట్రిబ్యూటర్ ఎమ్.ఎన్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం న ఘనంగా జరిగాయి..ముందుగా కొంజేటి వెంకటేశ్వర్లు చేత కేక్ కట్ చేపించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు..ఈ సందర్భంగా ఎమ్.ఎన్ రెడ్డి మాట్లాడుతూ కొంజేటి వెంకటేశ్వర్లు నిండు నూరేళు ఆయురారోగ్యాలతో విరజిల్లాలని ఆకాంక్షించారు.. ఆయన జీవితంలో అనుకున్న లక్ష్యాలను సాధించి ఉన్నత స్థానంలో నిలవాలని కోరారు.. ఈ వేడుకల్లో శ్రీనివాస్ యాదవ్ షేక్ అన్వర్ హుస్సేన్, విడుదల నవీన్ తదితరులు పాల్గొన్నారు...

## ఘనంగా బాలల దినోత్సవం



**క్రైమ్ కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు**,పండిట్ జవహర్ లాల్ నెహ్రు జన్మదిన వేడుకలు పాఠశాల హెచ్ ఎం ఏ వి రావు అధ్యక్షతన శుక్రవారంజరిగిన "బాలల దినోత్సవ" కార్యక్రమం లో ముఖ్య అతిధులు గా ఎం ఈ ఓ శర్మ, కె.సుబ్బారెడ్డి లు హాజరయ్యారు. నేటి బాలలే రేపటి పౌరులు , బాల్యం తిరిగిరానిదని బాగా చదువుకొని మీ తల్లితండ్రులకు, మీ ఊరికి చదుకున్న పాఠశాల కు మంచి పేరు తేవాలని వారు కోరారు. నెహ్రు కి బాలలన్నా, గులాబీ పువ్వులన్నా చాలా ఇష్టమని, ఎప్పుడూ తన కోటు పైన గులాబీ ని ఉంచుకునేవారని తెలియ జేశారు.పాఠశాల ఉపాధ్యాయిని కే నాగమణి విద్యార్థిని, విద్యార్థులకు గుర్తింపు కార్డులను బహుకరించారు. ఎస్ఎంసి సభ్యులు పాఠశాల టీచర్స్ పద్మజ, దయావతి, నాగమణి పవన్ లు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలి..



## నాణ్యమైన ఆహారాన్ని అందించాలి! రాష్ట్ర ఫుడ్ కమీ షన్ సభ్యులు బి. కాంతారావు

**క్రైమ్ కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు,** విద్యార్థిని విద్యార్థులకు నాణ్యమైన , రుచికరమైన, శుచి కరమైన ఆహారాన్ని మెనూ ప్రకారంఅందించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఫుడ్ కమిషన్ సభ్యులు బి కాంతారావు అన్నారు. జిల్లాలోని కందుకూరుపట్టణం, కందుకూరు మండలం, గుడ్లూరు మండలంలలో మాచవరం,గుడ్లూరు, కందుకూరు బాలుర బాలికల ఉన్నత పాఠశాలను శుక్రవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన ఆహారం అందించాలని ఆదేశించారు. ఆహారం నాణ్యత లోపిస్తే కఠిన చర్యలను తీసుకుంటామని హెచ్చరించారు. విద్యార్థులతో మాట్లాడుతూ కష్టపడి చదువుకొని ఉద్యోగం సంపాదించితల్లిదండ్రులకు గౌరవం తేవాలని అన్నారు. ఎంతోమంది ఉన్నత ఉద్యోగాలలో ఉన్న వారు ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలలో ఉండిప్రభుత్వ పాఠశాలలో చదువుకొని ఉన్నత పదవులు అధిరోహించారని ఆయన తెలిపారు. రేషన్ షాపులు, అంగన్వాడి కేంద్రాలు, ఎస్సీ, ఎస్టీ ,బీసీ వసతి గృహాలు, కేజీబీవీఎస్, గురుకుల వసతి గృహాలను తనిఖీ చేస్తామని ఆయన స్పష్టం చేశారు. ఆయన



పలుచోట్ల విద్యార్థిని, విద్యార్థులతో ముఖాముఖిగా మాట్లాడారు. మెనూ ప్రకారం ఆహారాన్ని అందిస్తున్నారా అని వారిని అడిగితెలుసుకున్నారు. విద్యార్థులకు మౌలిక వసతులను కల్పిస్తామని చెప్పారు. అంగన్వాడి కేంద్రాలు, పాఠశాలలో మెనూ ప్రకారం ఆహారాన్ని విద్యార్థులకు అందించకపోతే కఠిన చర్యలను తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మెప్మా పీడీ, ఇన్చార్జి డిఎస్ఓ లీలారాణి,సివిల్ సప్లై డిఎం అర్జున్ రావు,డిప్యూటీ డీఈవో నరసింహారావు, ఫుడ్ సేఫ్టీ డివిజన్ అధికారాణీ ప్రణతి,సోషల్ వెల్ఫేర్ శోభారాణి,ట్రైబల్ వెల్ఫేర్ సుజాత,హెచ్ ఎం లు ద్వారకా రాణి, నరసింహమూర్తి, ఎంఈఓ 1 శర్మ, ఎంఈఓ2 సుబ్బారెడ్డి, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులుచిత్తరు వెంకటేశ్వర్లు, పెరుగు ప్రసాదు,మాల్యారావు,పిడి బాలసుబ్రమణ్యం, మంగతాయారు, సీఆర్పీలు రమణారెడ్డి, ప్రతిభ,తదితరులు పాల్గొన్నారు.

# బి.ఆర్ ఆక్స్ ఫర్డ్ పాఠశాలలో బాలల దినోత్సవ వేడుకలు



**క్రైమ్ కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు,** పట్టణంలోని పామూరు రోడ్డు లో బి ఆర్ ఆక్స్ ఫోర్డ్ ఒలంపియాడ్ స్కూల్ లో శుక్రవారం బాలల దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. ముందస్తుగా మాజీ భారత ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు,విద్యార్థులు పూలమాలలను వేసి,ఆయన ఆధునిక సాంకేతిక భావాలను,పిల్లల పట్ల ఆయనకు గల ప్రేమను స్మరించుకోవడం జరిగింది.అనంతరం బాల,బాలికలు నృత్య ప్రదర్శనలు, ఆటపాటలతో పాఠశాల ప్రాంగణమంతా అలరించారు. యాజమాన్య సిబ్బంది విద్యార్థులకు భోజనం ఏర్పాటు చేసి,స్వీట్స్ పంచిపెట్టి,బహుమతులను అందజేసారు.ఈ సందర్భంగా బి.ఆర్ ఆక్స్ఫర్డ్ విద్యా సంస్థల చైర్మన్ ఉన్నం భాస్కరరావు మాట్లాడుతూ ప్రతి ఏడాది నవంబర్ 14న జవహర్ లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా దేశవ్యాప్తంగా చిల్డ్రన్స్ డే జరుపుకుంటారని నేడు పిల్లలందరికీ ప్రత్యేకమైన రోజు అన్నారు.పిల్లలందరికీ బాలల దినోత్సవ శుభాకాంక్షలను తెలియజేశారు. విద్యాసంస్థల డైరెక్టర్ జి.బాల భాస్కరరావు మాట్లాడుతూ విద్యార్థులు బాల్యం నుంచే క్రమశిక్షణ నైతిక విలువలను కలిగి చదువులోనే ఆనందాన్ని వెతుకుతూ ఉన్నత శిఖరాలు అధిరోహించి సమాజానికి ఉపయోగపడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలోవిద్యాసంస్థల కరస్పాండెంట్ బండి వెంకటేశ్వర్లు, డైరెక్టర్ బి. నరేంద్రబాబు, పాఠశాల డీన్, ప్రిన్సిపాల్స్ తదితర ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## నేటి బాలలె రేపటి పౌరులు.. పట్నం రామబ్రహ్మాం

### (మదర్ కేర్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ కరస్పాండెంట్)

**పామూరు, నవంబర్ 14, క్రైం కౌంటర్** నేటి బాలలు రేపటి పౌరులు అని మదర్ కేర్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ కరస్పాండెంట్ పట్నం రామబ్రహ్మాం అన్నారు. శుక్రవారం మదర్ కేర్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల నందు కరస్పాండెంట్ అధ్యక్షతన ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు జరిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత ప్రథమ ప్రధాని జవహర్లాల్ నెహ్రూ కు పిల్లలు అంటే చాలా అభిమానం అని, ఎక్కడికి వెళ్ళిన అతని పిల్లల వైపే ఉంటుందని అందుకే" చాచా నెహ్రూ" అంటారని, ఆయన పుట్టినరోజు నవంబర్ 14 బాలల దినోత్సవం గా జరుపుకుంటారని అన్నారు. అనంతరం పిల్లల విచిత్ర వేషధారణ, సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి, బాలల దినోత్సవ సందర్భంగా విద్యార్థులకు క్రీడలను ఏర్పరిచి గెలుపొందిన వారికి బహుమతులు అందజేసి, విద్యార్థులకు మిఠాయిలు పంచిపెట్టారు . ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# బాలల హక్కులపై న్యాయ విజ్ఞాన సదస్సు







బాలల హక్కులపై న్యాయ విజ్ఞాన సదస్సు.

**క్రైమ్ కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి ప్రతినిధి కందుకూరు,** మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో బాలల దినోత్సవంసందర్భంగా జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో న్యాయవిజ్ఞాన సదస్సు శుక్రవారం జరిగింది. ఈ కార్యక్రమానికి బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కె .ద్వారకా రాణి అధ్యక్షత వహించారు. ఈ సదస్సులో ఆమె మాట్లాడుతూ మాట్లాడుతూ బాలల హక్కులను గురించి, భారత రాజ్యాంగంలో బాల బాలికలకు పొందుపరిచిన చట్టాలపై అవగాహన కల్పించారు. బాలల దినోత్సవ శుభాకాంక్షలనుతెలియజేశారు. ఈ న్యాయ విజ్ఞాన సదస్సులో న్యాయవాదులు పోకూరికోటయ్య, పండిట్ సంపత్ , ముప్పవరపు కిషోర్ పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు సిబ్బంది పాల్గొన్నారు. న్యాయవాది సంపత్ కుమార్ మౌనంగానే ఎదగమని పాడిన పాట పిల్లల్లో ఉత్సాహాన్ని నింపింది.

# ఘనంగా బాలల దినోత్సవం



**క్రైమ్ కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు ,**పట్టణంలోని అమరనాధుని వారి పాలెం మోడల్ ప్రైమరీ స్కూల్ నందు శుక్రవారం బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు విద్యార్థులకు ఉన్నత స్థాయి వర్గాల వేషధారణ అలంకరించారు చాచా నెహ్రూని స్ఫూర్తిగా తీసుకొని ఉజ్వల భవిష్యత్తును సాధించాలని ఉపాధ్యాయురాలు శారదా దేవి విద్యార్థులకు సూచించారు నేటి బాలలే రేపటి పౌరులు అన్నారు. విద్యార్థులు భావి జీవితాన్ని తరగతి గదులే నిర్దేశిస్తాయని సూచించారు ప్రధానోపాధ్యాయులు సుభాషిని మాట్లాడుతూ విద్యార్థులకు క్రమశిక్షణతో ఉత్తమ అధ్యయనం విద్యను నిర్వహించాలని అధిరోహించాలని కోరారు ఉపాధ్యాయ లక్ష్మీనరసింహం మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధి చేస్తున్న కృషిని వివరించారు. మంచి ఉపాధ్యాయులు ఉండడంతో విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరుగుతుందన్నారు ప్రసన్న రాణి కోటయ్య తదితరు ఉపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులు చాచా నెహ్రూ లాంటి దేశం నాయకులు జీవితన్ని ఆదర్శంగా తీసుకొని ముందుకు పోవాలన్నారు ఈ కార్యక్రమంలో సవానంతరం శారదా దేవి తన సొంత నిధులు వెచ్చించి విద్యార్థులకు ఐడి కార్డులు టైర్లు గిఫ్ట బహుకరించారు టీచర్ కోటయ్య గ్లాస్ తో కూడిన టేబుల్ ని ప్రధాన ఉపాధ్యాయిని సుభాష్మిక అందజేశారు .ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు గోకరాజు మాధవరావు కామయ్య లతోపాటు పలువురు పాల్గొన్నారు.


# ఉపాధి పనులు పరిశీలన




**క్రైమ్ కౌంటర్ ప్రతినిధి లింగసముద్రం,మండలములోని వి ఆర్ కోట,** విశ్వనాధపురం, ఎర్రారెడ్డిపాలెం గ్రామాలలో జరుగుతున్న క్యాటిల్ షెడ్ పనులను ఏపీడిశ్రీనివాసరావు శుక్రవారం పరిశీలించారు. నాణ్యత ప్రమాణాలను పాటించాలని సిబ్బందికి సూచించారు. త్వరగా పూర్తి చేయాలని లబ్ధి దారులకు తెలియ జేశారు. అనంతరం ఉపాధి కార్యాలయంలో సిబ్బందితో సమీక్ష నిర్వహించిఈ కేవైసీ, హార్టికల్చర్, కంపోస్ట్ ఫిట్స్, పారం పాండ్స్ లక్ష్యాల మేరకు పూర్తి చేయాలని సిబ్బందికి నిర్దేశించారు. ఈ సమావేశంలో సిబ్బంది పాల్గొన్నారు.

## రాష్ట్రంలో త్వరలోనే డ్రోన్ ట్యాక్సీలను తీసుకువస్తాం

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని భారతదేశానికి పెట్టుబడుల ముఖద్వారంగా (గేట్వే) తీర్చిదిద్దుతున్నామని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. విశాఖపట్నంలో జరుగుతున్న సీఐఐ భాగస్వామ్య సదస్సులో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అపార అవకాశాలను, ప్రభుత్వ దార్శనికతను ప్రపంచ పారిశ్రామికవేత్తల ముందు ఆవిష్కరించారు. త్వరలోనే ఏపీ నుంచి డ్రోన్ ట్యాక్సీలను ప్రారంభిస్తామని, విశాఖలో 'ఆంధ్రా మండపం' నిర్మిస్తామని కీలక ప్రకటనలు చేశారు. ఈ సదస్సుకు 72 దేశాల నుంచి 522 మంది విదేశీ ప్రతినిధులతో పాటు మొత్తం 2,500 మంది పారిశ్రామికవేత్తలు హాజరయ్యారని చంద్రబాబు తెలిపారు. విశాఖపట్నం అత్యంత సుందరమైన, సురక్షితమైన నగరమని, ఇక్కడి



ప్రకృతి వనరులు, బీచ్లు, కొండలు ఎంతో ప్రత్యేకమైనవని కొనియాడారు.

# త్వరలో మోడీ దుర్మార్గమైన పాలనను అంతమొందిస్తాం






**క్రైమ్ కౌంటర్ న్యూస్....ప్రకాశం జిల్లా.....** రాష్ట్ర యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మోర తోటి విజయ్ కుమార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు వేటూరి శివా అర్జున్ ఆధ్వర్యంలో జిల్లా యోజన విసురుస్థాయి సమావేశం జరిగింది ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర ఉపాధ్యక్షులు జోనల్ ఇంచార్జ్ మోరతోటి విజయకుమార్ , మాట్లాడుతూ భారత దేశంలో జరుగుతున్న ఎన్డీఏ కూటమి ఆధ్వర్యంలో మోడీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక అవలంబిస్తున్న రాజ్యాంగ వ్యవస్థల నిర్వీర్యం చేస్తూ రాజ్యాంగాన్ని ఖూనీ చేస్తున్నారు అన్ని రాష్ట్రాల్లో ఓట్ చోరీకి పాల్పడుతూ ప్రజల హక్కుగా ఉన్న ఓటుని దొడ్డిదారిలో దొంగలు ఇస్తున్నారు అని విమర్శించారు ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు షేక్ సైదా , రాష్ట్ర ప్రధాన యువజన కాంగ్రెస్ జిల్లా ఇంచార్జ్ దాసరి రవి కొండేపి నియోజకవర్గ ఇన్చార్జి శ్రీపతి సతీష్ రాష్ట్ర సోషల్ మీడియా కోఆర్డినేటర్ పాలేటి మహేష్, ఒంగోలు ఇన్చార్జ్ సంతనూతలపాడు యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు రాజు ప్రకాశం జిల్లా యువజన నాయకులు పాల్గొన్నారు ఓట్ జోర్ గద్దే చోర్ గోడ పత్రికల ఆవిష్కరించారు.....

# విద్యార్థులకు ఐడి కార్డుల బహుకరణ



**క్రైమ్ కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు,**బాలల దినోత్సవం సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి కూనం సుబ్బారెడ్డి మోడల్ ప్రైమరీ స్కూల్ పలుకూరు పాఠశాలలో చదువుతున్న 90 మంది విద్యార్థులకు గుర్తింపు కార్డులను శుక్రవారం బహుకరించారు. ఈ సందర్భంగా దాత మండల విద్యాశాఖ అధికారి సుబ్బారెడ్డి మాట్లాడుతూ తాను ఇదే పాఠశాలలో ప్రాథమిక విద్యాభ్యాసం చేయడం జరిగిందని బాల్య స్మృతులను గుర్తు చేసుకున్నారు. ప్రభుత్వం విద్య కోసం అనేక కార్యక్రమాలను అమలు చేస్తున్నదని, అనేక సౌకర్యాలు కల్పిస్తున్నారని పలుకూరులో మోడల్ ప్రైమరీ స్కూల్ ఏర్పాటు చేయడం ద్వారా తరగతికొక ఉపాధ్యాయుడు, తల్లికి వందనం, డొక్కా సీతమ్మ మధ్యాహ్నబడి భోజనం ద్వారా సన్న బియ్యంతో కూడిన భోజనం, స్టూడెంట్ కిట్ ,మనబడి మన భవిష్యత్తు ద్వారా విశాలమైన తరగతి గదులు స్మార్ట్ టీవీ, ప్రొజెక్టర్ ఇంటర్నెట్ సౌకర్యం ద్వారా విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తూ విద్యార్థులు పోటీ ప్రపంచంలో ముందుకు వెళ్తున్నారని తల్లిదండ్రులంతా ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేసి తమ విద్యార్థులందరినీ ఇక్కడే చేర్పించాలని కోరారు విద్యార్థులందరికీ బాలల దినోత్సవ శుభాకాంక్షలను తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్య అతిథి నాగ కుమార శర్మ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఈ పాఠశాల పూర్వ విద్యార్థి మండల విద్యాశాఖ అధికారి సుబ్బారెడ్డి పాఠశాలలోని విద్యార్థులందరికీ ఐడి కార్డులను ఇవ్వడం అభినందనీయం అని తెలిపారు. అనంతరం వారు నెహ్రూ జీవిత విశేషాలను తెలియజేసి చిన్నారులకు శుభాకాంక్షలనుతెలియజేశారు. ప్రధానోపాధ్యాయులు సుధాకర రావు మాట్లాడుతూ దాత మండల విద్యాశాఖ అధికారి సుబ్బారెడ్డి విద్యార్థులందరికీ ఐడీ కార్డులను ఇవ్వడం సంతోషకరమని ఉపాధ్యాయులందరి తరపున వారికి ప్రత్యేక కృతజ్ఞతలను తెలియ జేశారు . ఈ కార్యక్రమంలో స్కూల్ కాంప్లెక్స్ చైర్మన్ షౌకతుల్లా పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ వేముల నరేష్,ఉపాధ్యాయులు గీత ,శ్రీనివాసులు, పివి రమేష్, గౌస్ ఉన్నిసా బేగం సిఆర్ఎంటిలు శ్రీనివాసరావు వెంకటేష్ లు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే గా బుర్రా అభివృద్ధి చూడటానికిఎవరొస్తారో తేల్చుకోండి



**క్రైమ్ కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు,**కులాలు, మతాలు ప్రాంతాలుగా ప్రజలను విడగొడుతుంది మీ తెలుగుదేశం పార్టీనే

షేక్ రఫీ పట్టణ అధ్యక్షులు అన్నారు.అవినీతి, అక్రమాల్లో ఆరితేరిన జనిగర్ల నీవా బుర్రాని విమర్శించేది

మద్దసాని నవీన్ యాదవ్ నియోజకవర్గ యూత్ అధ్యక్షులు పేర్కొన్నారు. రేషన్ బియ్యం వ్యాపారాలలో హద్దులు ఏర్పాటు చేసుకుని దందా చేస్తున్న మీరా బుర్రాని విమర్శించేది కాట్రగడ్డ వెంకట్రావు గుడ్లూరు మండల ఉపాధ్యక్షులు చెప్పారు.

మహిళలతో ఎలా ప్రవర్తించాలో మీ తెలుగుదేశం నాయకులకు నేర్పండి.

కొత్తగొర్ల.వసంత లక్ష్మి పట్టణ మహిళాధ్యక్షురాలు పేర్కొన్నారు.పథకాలు ఆటకెక్కిచ్చిన కూటమి ప్రభుత్వాన్ని నిలదీయండిలి .

దేవరకొండ ఆదిలక్ష్మి అంగన్వాడి నియోజకవర్గ అధ్యక్షురాలు తెలియజేశారు. ప్రభుత్వం మెడికల్ కాలేజీలను ప్రైవేటు పరం చేయవద్దని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ చేసిన నిరసన కార్యక్రమంలో ఇన్చార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ లేవనెత్తిన అవినీతి అంశాలను పక్కనపెట్టి వ్యక్తిత్వ విషయాలు తెలుగుదేశం పార్టీ నాయకులు మాట్లాడటం సరైనది కాదని వైఎస్సార్ సీపీ నాయకులు స్థానిక పామూరు రోడ్ లోని పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో హితవు పలికారు. స్థానిక అధికార పార్టీ ఎమ్మెల్యే చేస్తున్న అవినీతి అక్రమాలు మట్టి ఇసుక దందా రేషన్ మాఫియా కల్తీ మద్యం పేకాట శిబిరాల నిర్వహణలాంటి అంశాలపై మాట్లాడితే సరైన సమాధానం చెప్పలేక తెలుగుదేశం పార్టీ నాయకులు పిచ్చి పిచ్చి ప్రేలాపన పేలుతున్నారని అన్నారు.మీ మానస పత్రిక లో వచ్చిన కథనాల్లో దేన్నైనా ఖండించారా లేక అప్పుడు ఏమన్నా గుడ్డి గాడిద పల్లుతోముతున్నారా అని జిల్లా సెక్రెటరీ చీమల వెంకటరాజా మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ వాళ్ళ చేస్తున్న తప్పుడు ఆరోపణలను తిప్పి కొట్టారు. అవినీతి జరగలేదని మీరు చెప్పుకోవటం కాదు ప్రజలు ప్రతిదీ గమనించగలరు అని అన్నారు. ఉలవపాడు మండల అధ్యక్షులు నన్నం పోతురాజు మాట్లాడుతూ బుర్రా మధుసూదన్ యాదవ్ ఎమ్మెల్యేగా కనిగిరిలో ఉన్నప్పుడు చేసిన అభివృద్ధి సంక్షేమాన్ని పరిశీలించడానికి మీలో ఎవరు వస్తారో తేల్చుకోండి అంటూ బహిరంగ సవాల్ విసిరారు. టీటీడీ బోర్డు మెంబర్ గా ఉన్న బుర్రా మధుసూదన్ యాదవ్ హిందూ ధర్మాన్ని పాటించే దళిత కాలనీలో వెంకటేశ్వర స్వామి దేవాలయాలు నిర్మించారు, దాదాపు 50 వేలకు పైగా ప్రజలను ఉచితంగా కలియుగ ప్రత్యక్ష దైవం వెంకటేశ్వర స్వామిని దర్శింపచేశారు ఇది ఆయన కేక రికార్డు. మూడు నియోజకవర్గాల్లో విస్తరించిన ఓవి రోడ్డు పనులను 112 కోట్లు శాంక్షన్ చేయించి త్వరగా పూర్తి చేయడానికి ప్రయత్నించారు. అప్పటి కాంట్రాక్టర్ ఇప్పుడు మీ కూటమి ప్రభుత్వంలో ఎమ్మెల్యేగా ఉండి మీరు వచ్చిన ఈ 18 నెలల్లో పనులు ఎందుకు పూర్తి చేయించలేకపోయారో ఒక్కసారి పరిశీలించుకుంటే బాగుంటది అని హితవు పలికారు. సింగరాయకొండ-మైదుకూరు హైవే లో కాంట్రాక్టర్ను బెదిరించి కమిషన్ కోసం బేరాలు చేసి మీ అధిష్టానం దగ్గర చివాట్లు తిన్నది మీ ఎమ్మెల్యే కాదా అని ప్రశ్నించారు. మాలకొండను ప్రైవేటు కంపెనీలకు దారా దత్తం చేయడానికి ప్రయత్నిస్తుంది మీరు కాదా దీనిని బట్టి అవినీతి అనకొండ ఎవరో ఇట్టి అర్థమవుతుందని విమర్శించారు.పట్టణ అధ్యక్షులు షేక్ రఫీ మాట్లాడుతూ బుర్రాను విమర్శించే స్థాయి మీది కాదు పట్టణంలో గంజాయి స్మగ్లింగు, వ్యభిచార గృహాల నిర్వహణ తెలుగుదేశం పార్టీ నాయకులు బహిరంగంగా చేస్తున్నారని పోలీసులకు పట్టుబడి మాఫీ చేసుకోవటానికి ప్రయత్నించి అమాయకులను బలి చేసిన చరిత్ర మీ తెలుగుదేశం పార్టీ వారిదే అని అన్నారు. అన్ని అనుమతులతో టెండర్ ద్వారా దక్కించుకున్న బిఎస్ఎన్ఎల్ రూములను ఎటువంటి సంబంధం లేని మున్సిపాలిటీ వారిని రెచ్చగొట్టి సీజ్ చేయించారు. పొట్టకూటి కోసం అక్కడ వ్యాపారం చేసుకుంటున్న చిరు వ్యాపారస్తులను బజారున పడేయించింది మీ తెలుగుదేశం పార్టీ అండదండలతోనే. అక్రమంగా వ్యాపారస్తులు దగ్గర డబ్బులు వసూలు చేశారని మాట్లాడే మీరు నిరూపించగలరని సవాల్ విసిరారు. ప్రతి నెల క్రమం తప్పకుండా బిఎస్ఎన్ఎల్ కు రెంట్ కడుతూనే ఉన్నామని తెలిపారు. మేము మీ అవినీతిని నిరూపిస్తే మీరు రాజకీయ సన్యాసం తీసుకుంటారా అని అన్నారు. కులాలకు మతాలకు ముడిపెట్టి గత 40 సంవత్సరాలుగా ప్రశాంతంగా అంకమ్మ తల్లి దేవాలయ ప్రాంగణంలో వ్యాపారం నిర్వహించుకుంటున్న వారిపై కక్ష పూరిత ధోరణితో అన్య మతస్తులని ముద్ర వేసి కులాల్ని మతాన్ని రెచ్చగొడుతుంది మీరేనని తీవ్రంగా విమర్శించారు.

నియోజకవర్గ యువజన అధ్యక్షులు మద్దసాని నవీన్ మాట్లాడుతూ మా ఇన్చార్జి పదే పదే నాన్ లోకల్ అని మాట్లాడుతున్నారు. మీకు ఏమాత్రం ఇంగిత జ్ఞానం ఉన్నా ఈ విషయాన్ని మాట్లాడరు బుర్రా మధుసూదన్ యాదవ్ పుట్టుక మూలాలు ఈ నియోజకవర్గంలోనే ముడిపడి ఉన్నాయన్న సంగతి గుర్తుఎరిగి మాట్లాడితే మంచిది. గతంలో ఇన్చార్జిగా ఈ నియోజకవర్గంలో పనిచేసిన అనుభవం ఉన్నది ఈ విషయాలు మాట్లాడుతున్న తెలుగుదేశం పార్టీ నాయకుడు జనిగర్ల నాగరాజు అవినీతి అక్రమాలకు పాల్పడిన చరిత్ర నీది.గత ఎన్నికల్లో మా పార్టీ ఎంపీ అభ్యర్థి విజయసాయిరెడ్డి దగ్గర నీ బంధువుల రెకమండేషన్ తో డబ్బులు తెచ్చుకున్న సంగతి మరిచిపోయావా. గుడ్లూరు మండలంలో జెనిగర్ నాగరాజు తన తోటి కాంట్రాక్టర్లను మోసగించి బిల్లులన్నీ చేసుకుంటే గుడ్లూరు పోలీస్ స్టేషన్లో కంప్లైంట్ ఇచ్చిన సంగతి మరిచిపోయావా అని అన్నారు. అర్హత లేని వారి దగ్గర డబ్బులు తీసుకుని ఒక రైతు పొలాన్ని మరొక రైతుకు ఎక్కించి మండలంలోని తాసిల్దార్ ఆఫీస్ లో నీ అవినీతి బయటపడ్డ సంగతి తెలియదు అనుకుంటున్నావా. తెట్టు ఎస్.టి మహిళ దగ్గర అంగనవాడి పోస్ట్ ఇప్పిస్తానని లక్ష రూపాయలు వసూలు చేసిన నీవా బుర్రా.మధుసూదన యాదవుని విమర్శించేది నీ స్థాయి తెలుసుకొని ప్రవర్తిస్తే బాగుంటుందని అన్నారు.గుడ్లూరు మండల ఉపాధ్యక్షులు కాట్రగడ్డ వెంకట్రావు మాట్లాడుతూ నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ హద్దులు గీసుకుని రేషన్ దందాలను నిర్వహిస్తుందని ఈ హద్దులు దాటిన వారిపై శిరస్సు నాయిలు పోసి తగలపెడతామని బహిరంగంగా మాట్లాడుతున్నారని అన్నారు. పట్టణ అధ్యక్షుడు గామా మల్లేశ్వరరావు అయితే ఒక అడుగు ముందుకు వేసి ఒక మహిళ ను చూడకుండా ఫోన్ చేసి భయభ్రాంతులకు గురిచేసి బెదిరించిన సంగతి ఆడియో రూపంలో వైరల్ అయిందని అన్నారు. రేషన్ బియ్యం అక్రమ రవణాలో కందుకూరు నియోజకవర్గం అగ్రస్థానంలో ఉందంటే అవినీతి ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవాలని ఎప్పటికైనా మీ అవినీతి చర్యలు కప్పి పుచ్చుకునేందుకు ఎదుటి వారిపై నిందారోపణ చేయొద్దని అన్నారు.

మా ఇన్చార్జి ఉచిత బస్సు ఇస్తున్నారు కానీ పథకాలు ఇస్తే కదా డబ్బులు ఉండేది అని అన్నారు. దానిని వక్రీకరిస్తూ క్షమాపణ చెప్పాలి అని మీరు అంటున్నారు. ప్రజల తరఫున ఉచిత బస్సు ఇచ్చారు. పథకాలు కూడా అమలు చేస్తే ప్రతి పేదవారి దగ్గర డబ్బులు ఉంటాయి అనటం తప్పా.ఇంటూరి నాగేశ్వరరావుకి వ్యతిరేకంగా షేక్ రఫీ ఇండిపెండెంట్గా నామినేషన్ వేసి డబ్బులు తీసుకొని రాజీ పడిన సంగతి తెలియదు అనుకున్నావా.బుర్రా.మధుసూదన్ యాదవ్ ను కించపరిచే విధంగా మాట్లాడితే మీరు ఏ విధంగా నియోజకవర్గంలో మోసాలు చేశారో అన్ని మాకు తెలుసు అని అన్నారు.నియోజకవర్గ అంగనవాడి అధ్యక్షురాలు దేవరకొండ ఆదిలక్ష్మి మాట్లాడుతూ ఉన్న పథకాలన్నీ ఊడబెరికి ఉచిత బస్సు ఇస్తే మహిళలకు ఒరిగేది ఏంటని సూటిగా ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వ మోసాలను మహిళలు నిలదీయాల్సిన అవసరం కూడా ఉందని ఈ సందర్భంగా అన్నారు. ఈ సమావేశంలో

గణేశం గంగిరెడ్డి, ముప్పవరపు కిషోర్, రావులకొల్లు బ్రహ్మానందం, గేరా మనోహర్, తల్లపనేని గోపి, కూరపాటి వెంకట్రామిరెడ్డి, ఉచ్చులూరి రవీంద్ర, నల్లమోతు. చంద్రమౌళి,చనమాల కోటేశ్వరరావు, షేక్ రహీం, కొల్లిపర శ్రీనివాసులు, మల్లె బోయిన శివకృష్ణ, కాపులూరి మధుసూదన్, పఠాన్ ఆయుబ్ ఖాన్, కోరిశపాటి రవికాంత్ రెడ్డి, పెయ్యాల. వెంకట రమణయ్య, షేక్ జిలాని, షేక్ సుల్తాన్, తుళ్లూరు ఆదిలక్ష్మి, తన్నీరు ధరణి తదితరులు పాల్గొన్నారు.

# ఆ ఫార్ములా పనిచేసింది.. ప్రధాని మోదీ



బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి సాధించిన అద్భుత విజయంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆనందం వ్యక్తం చేశారు. ఢిల్లీలోని బీజేపీ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన విజయోత్సవ సభలో మోదీ ప్రసంగించారు. దీన్ని భారత ప్రజాస్వామ్య విజయంగా అభివర్ణించారు. "జయ ఛఠీ మైయా..." అంటూ తన ప్రసంగాన్ని మొదలుపెట్టిన ప్రధాని మోదీ .. బిహార్ ప్రజలు మరోసారి అభివృద్ధికి, ప్రజా సేవకు పట్టం కట్టారని స్పష్టం చేశారు. తాము ప్రజలకు సేవకులమని.. వారి సంతోషం కోసం కష్టపడతామని వెల్లడించారు. అందుకే బిహార్ రాష్ట్రం మొత్తం 'ఫిర్ ఏక్ బార్ ఎన్డీఏ సర్కార్' అని నినదించిందని తెలిపారు.

కొన్ని పార్టీలు అనుసరించే 'ముస్లిం-యాదవ్' (ఎంవై-%వ్%) అనే పాత బుజ్జగింపు సూత్రాన్ని బిహార్ ప్రజలు ఈసారి తిరస్కరించారని ప్రధాని మోదీ.. పరోక్షంగా మహాఘట్‌బంధన్‌ను ఉద్దేశించి విమర్శలు చేశారు. దీనికి బదులుగా.. మహిళలు-యువత (ఎంవై-%వ్%) అనే కొత్త.. శక్తివంతమైన %వ్% కలయిక ఎన్డీఏ అపూర్వ విజయాన్ని సుస్థిరం చేసిందని ఆయన పేర్కొన్నారు. అంతేకాకుండా బిహార్‌లో ' జంగిల్ రాజ్ (ఆటవిక రాజ్యం)', 'కట్టా సర్కార్ (తుపాకీ పాలన)' యుగం తిరిగి రావడానికి అక్కడి యువత సుముఖంగా లేదని నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. బిహార్‌లోని నక్సల్స్ ప్రభావిత ప్రాంతాల్లో కూడా ఈసారి ఎలాంటి ఘర్షణలు లేకుండా పోలింగ్ చాలా ప్రశాంతంగా జరిగిందని పేర్కొన్నారు. జంగల్ రాజ్ అంతం కావడం వల్లే ఈ మార్పు వచ్చిందని తెలిపారు.

1995లో 1500 కంటే ఎక్కువ పోలింగ్ కేంద్రాల్లో రీపోలింగ్ జరిగేదని.. 2005కు ముందు కూడా కొన్ని వందల చోట్ల జరిగినట్లు ప్రధాని మోదీ గుర్తు చేశారు. కానీ ఈసారి ఎన్నికల్లో ఒక్కచోట కూడా రీపోలింగ్ అవసరం రాలేదని.. ఇది బిహార్‌లో మెరుగైన శాంతి భద్రతలకు నిదర్శనమని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ 'ముస్లిం లీగ్ మావోయిస్ట్ కాంగ్రెస్'గా మారిపోయిందని.. పూర్తిగా ఆ ఎజెండానే నడుపుతోందని ప్రధాని తీవ్ర విమర్శలు గుప్పించారు. అంతర్గత విభేదాల కారణంగా కాంగ్రెస్ మరోసారి చీలిపోయే ప్రమాదం ఉందని ఆయన హెచ్చరించారు.

ఇక తమ ప్రభుత్వం ఛఠ్ పూజను యునెస్కో హెరిటేజ్ లిస్ట్‌లో చేర్చడానికి కృషి చేస్తోందని.. దాని ద్వారా ఈ సంస్కృతిని ప్రపంచానికి పరిచయం చేయడమే లక్ష్యమని ప్రధాని మోదీ తెలిపారు. ఈ సందర్భంగా ఎన్డీఏ కూటమికి అద్భుతమైన విజయాన్ని అందించినందుకు నితీష్ కుమార్ నాయకత్వాన్ని.. పార్టీ శ్రేణులను అభినందించారు. ఈ విజయం బిహార్‌ను కొత్త శిఖరాలకు చేర్చడానికి తమలో ఉత్సాహాన్ని పెంచిందని తెలిపారు.

## విద్యార్థులు క్రమశిక్షణతో ఉన్నత శిఖరాలను అధిరోహించాలి.. ఎం జయ కుమార్

**బాలల దినోత్సవ వేడుకలలో సందడి చేసిన బాల నటుడు.. పుష్కర్**






**పామూరు, నవంబర్ 14, క్రైం కౌంటర్** విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత శిఖరాలను అభిరోహించాలని సెయింట్ మార్క్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ కరస్పాండెంట్ ఎం. జయ కుమార్ అన్నారు. శుక్రవారం సెయింట్ మార్క్స్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల నందు కరస్పాండెంట్ ఎం జయ కుమార్ అధ్యక్షతన ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు జరిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత ప్రథమ ప్రధాని జవహర్లాల్ నెహ్రూ కు పిల్లలు అంటే చాలా అభిమానం అని, ఎక్కడికి వెళ్ళిన అతని చూపు పిల్లల వైపే ఉంటుందని అందుకే" చాచా నెహ్రూ" అంటారని, ఆయన పుట్టినరోజు నవంబర్ 14 బాలల దినోత్సవం గా జరుపుకుంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో సెయింట్ మార్క్స్ విద్యాసంస్థల అధినేత యం. జయకుమార్ ఆధ్వర్యంలో బాల నటుడు పుష్కర్ తండెల్, మిరాయి, దేవరా వంటి సినిమాలలో నటించి బాలుడు బాల దినోత్సవం కార్యక్రమం లో పాల్గొనించి విద్యార్థులకు మంచి స్పీచ్ ను అందించి సందడి చేశారు. . ఈ కార్యక్రమంలో బాల బాలికలు ఉపాధ్యాయులు ఉపాధ్యాయేతర సిబ్బంది , తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## బాలలే భావితరాల బంగారు భవిష్యత్తుకు బాటలు..

**బండి భాస్కరరావు (వివేక విద్యాసంస్థల సెక్రటరీ)**





**పామూరు, నవంబర్ 14, క్రైం కౌంటర్** నేటి బాలలే భావితరాల బంగారు భవిష్యత్తుకు బాటలని, చిన్నారుల చిరునవ్వులే నేలమీద హరవిల్లు అని వివేక విద్యాసంస్థల సెక్రటరీ బండి భాస్కరరావు అన్నారు. శుక్రవారం వివేకా ఉన్నత పాఠశాల నందు హెడ్మాస్టర్ బండి లక్ష్మీ అధ్యక్షతన జరిగిన బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా వివేక విద్యాసంస్థల సెక్రటరీ బండి భాస్కరరావు మాట్లాడుతూ భారత ప్రథమ ప్రధాని జవహర్లాల్ నెహ్రూ కు పిల్లలు అంటే చాలా అభిమానం అని, ఎక్కడికి వెళ్ళిన అతని పిల్లల వైపే ఉంటుందని అందుకే" చాచా నెహ్రూ" అంటారని, ఆయన పుట్టినరోజు నవంబర్ 14 బాలల దినోత్సవం గా జరుపుకుంటారని అన్నారు. అనంతరం పిల్లల విచిత్ర వేషధారణ, సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి, బాలల దినోత్సవ సందర్భంగా విద్యార్థులకు క్రీడలను ఏర్పరిచి గెలుపొందిన వారికి బహుమతులు అందజేసి, విద్యార్థులకు మిఠాయిలు పంచిపెట్టారు . ఈ కార్యక్రమంలో వివేక డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ మూర్తి మహా లక్ష్మయ్య, ఇంటర్మీడియట్ కళాశాల ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఎన్డీఏ కూటమికిమరో సారి పట్టంకట్టిన బీహార్ ప్రజలు

**బిజెపి నేత విజయ్ కుమార్ చారి**



**పామూరు, నవంబర్ 14, క్రైం కౌంటర్** బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి 200 పైగా సీట్ల విజయం సాధించడం పట్ల కనిగిరి నియోజకవర్గ బిజెపి నాయకులు పెరమన విజయ్ కుమార్ చారి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శుక్రవారం వెలువడిన బీహార్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల గురించి మాట్లాడుతూకుట్రలు, కుతంత్రాలు, ఓట్ చోరీ అంటూ అర్థం పర్థంలేని ఆరోపణలు, కుమ్మక్కు రాజకీయాలు అన్నింటినీ దాటుకుని ప్రజలను మాత్రమే నమ్ముకుని ప్రజలకు చేసిన మేలు మాత్రమే ప్రచారం చేస్తూ బీహార్ ఎన్నికల్లో ప్రధాని నరేంద్రమోదీ సమర్థ నాయకత్వంలో ఎన్డీఏ కూటమి సాధించిన ఘన విజయం భారత రాజకీయ ఎన్నికల చరిత్రలో చారిత్రాత్మకమైనది అన్నారు. అధికార పార్టీలకు సాధారణంగా ఉండే వ్యతిరేకతను దాటుకొని గత ఎన్నికల్లో సాధించిన మెజారిటీని మించి ప్రజల మెప్పు పొంది అత్యధిక సీట్లతో బీహార్ లాంటి రాష్ట్రంలో దిగ్విజయం సాధించడం బిజెపి మరియు ఎన్డీఏ కూటమి పార్టీల విశ్వసనీయతకు నిదర్శనం. వికసిత భారత్ మాత్రమే లక్ష్యంగా ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో ముందుకు సాగుతున్న ఎన్డీఏ కూటమి హర్యానా, మహారాష్ట్ర ఎన్నికల తర్వాత బీహార్ ఎన్నికల్లో వరుసగా మరోమారు సాధించిన విజయం ప్రత్యేకమైనది. ఈ సందర్భంగా అనునిత్యం పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తూ ఎన్నికల రణరంగంలో విజయవంతంగా పోరాడిన భారతీయ జనతా పార్టీ కార్యకర్తలకు, ఎన్ డి ఏ నాయకులకు విజయ్ కుమార్ చారి శుభాకాంక్షలు తెలియజేశారు.

## బీహార్ ఎన్నికల్లోఒక్కస్థానం నుంచి ఏకంగా 22 స్థానాలకు ఎగబాకి



బీహార్ శాసనసభ ఎన్నికల తుది ఫలితాల్లో ఎన్డీఏ ఎవరూ ఊహించని స్థాయిలో సత్తా చాటింది. ఎగ్జిట్ పోల్స్ అంచనాలను మించి భారీ విజయం దిశగా అడుగులు వేస్తోంది. ముఖ్యంగా 200 మార్కును దాటి డబుల్ సెంచరీ చేసింది. అయితే ఇందులో మరో ఆశ్చర్యకరమైన అంశం కూడా అందరినీ ఆకట్టుకుంటోంది. శ్రీరామ చంద్రుడికి ఆంజనేయుడిలా.. మోదీకి చిరాగ్ పాశ్వాన్ నిలిచారు. ఒకప్పుడు ఒకే ఒక సీటుకు పరిమితమై.. రాజకీయాల్లో వెనక్కి నెట్టబడ్డారని భావించిన చిరాగ్ పాశ్వాన్ పార్టీ.. ఇప్పుడు ఏకంగా 22 స్థానాల్లో ఆధిక్యంలో దూసుకుపోతూ ఎన్డీయే కూటమికి అత్యంత బలమైన భాగస్వామిగా ఉద్భవించింది.ఈ అనూహ్య విజయం చిరాగ్ పాశ్వాన్‌కు అప్పటి వరకు అంటగట్టిన 'ఓటు కట్టర్' అనే ముద్రను చెరిపివేసింది. ప్రస్తుతం ఎన్డీయే కూటమిలోని బీజేపీ, జేడీ(యూ)లతో కలిసి పోటీ చేసిన ఎల్జేపీ(ఆర్వీ) చరిత్రలో ఇదే అత్యుత్తమ అసెంబ్లీ ఎన్నికల ప్రదర్శనగా నిలిచింది. ఈ భారీ పురోగతి అధికార కూటమి గెలుపు ఉత్సాహాన్ని మరింత పెంచడమే కాకుండా.. పాట్నాలోని రాజకీయ సమీకరణాలను పూర్తిగా మార్చివేసింది.2020 ఎన్నికలతో పోలిస్తే ఇది నాటకీయ మలుపుగా నిలుస్తోంది. అప్పటి ఎన్నికల్లో చిరాగ్ ఒంటరిగా 137 స్థానాల్లో పోటీ చేసినప్పటికీ ఒకే ఒక్క సీటు గెలిచారు. అయితే అప్పటి ముఖ్యమంత్రి నితీష్ కుమార్‌ను లక్ష్యంగా చేసుకున్న ఆయన ప్రచారం.. జేడీ(యూ) ఓట్లను చీల్చడం ద్వారా ఆ పార్టీ బలం 71 నుంచి 43 స్థానాలకు పడిపోవడానికి దోహదపడింది. కానీ ఈసారి ఎల్జేపీ(ఆర్వీ) కేవలం 'స్పాయిలర్' పాత్రకే పరిమితం కాలేదు. వారికి కేటాయించిన 29 సీట్లలో 22 స్థానాల్లో ఆధిక్యం సాధించడం ద్వారా.. ఆ నిర్ణయం సరైనదేనని రుజువు చేశారు. ఈ ఫలితాలు చిరాగ్‌ను ఈ ఎన్నికల కీలక విజేతలలో ఒకరిగా నిలబెట్టాయి.పార్టీలో అంతర్గత గొడవలు, బాబాయ్ పశు పతి నాథ్ పరాస్‌తో చీలిక తర్వాత చిరాగ్ రాజకీయంగా తన బలాన్ని క్రమంగా పునరుద్ధరించుకున్నారు. 2024 లోక్‌సభ ఎన్నికల నాటికి ఎన్డీయేలోకి తిరిగి వచ్చి, పార్లమెంట్ స్థానం గెలుచుకుని, మోదీ మంత్రివర్గంలో స్థానం సంపాదించారు. 43 ఏళ్ల చిరాగ్ గతంలో నితీష్ కుమార్‌పైనే అభ్యంతరం ఉందని.. ప్రధాని నరేంద్ర మోదీ లేదా బీజేపీతో కాదని పదేపదే చెప్పారు. ఈ ఎన్నికల ప్రచారంలో ఆయన ఆ వైరాన్ని పూర్తిగా పక్కన పెట్టారు. ఆయన పార్టీ ఉత్తర, మధ్య, దక్షిణ బీహార్‌లలోని బహదూర్‌గంజ్, గోవింద్‌గంజ్, మహువా, బఖ్తియార్‌పూర్ వంటి కీలక నియోజక వర్గాల్లో ముందంజలో ఉంది. ఈ ధోరణులు కొనసాగితే.. గతంలో అంచున ఉన్న రాజకీయ శక్తి ఇప్పుడు సుస్థిరమైన ఓటు బ్యాంకుతో బలమైన ఎన్డీయే మిత్రపక్షంగా మారినట్లు చరిత్రలో నిలిచిపోతుంది.

## భారత్‌తో భాగస్వామ్యం ప్రపంచానికి మేలు చేస్తుందన్న పీయూష్ గోయల్



బలమైన ఆర్థిక బంధాలను ఏర్పరుచుకుంటున్న తరుణంలో భారత్‌తో భాగస్వామ్యం కావడం ద్వారా ప్రపంచ దేశాలు ఎంతో ప్రయోజనం పొందుతాయని, ఇది ప్రపంచవ్యాప్తంగా ఉమ్మడి శ్రేయస్సుకు దారితీస్తుందని కేంద్ర వాణిజ్యం, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ అన్నారు. శుక్రవారం విశాఖపట్నంలో జరిగిన సీఐఐ భాగస్వామ్య సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి ఉపరాష్ట్రపతి సీ.పీ. రాధాకృష్ణన్, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు హాజరయ్యారు.ఈ సందర్భంగా పీయూష్ గోయల్ మాట్లాడుతూ, నూతన భౌగోళిక-ఆర్థిక క్రమంలో భారత్ తనదైన శైలిలో ముందుకు సాగుతోందని తెలిపారు. సాంకేతికత ద్వారా శ్రేయస్సు, నైతికత ద్వారా విశ్వాసం, సామర్థ్యం ద్వారా వాణిజ్యం అనే మూడు సూత్రాలతో ప్రగతి పథంలో పయనిస్తోందని వివరించారు. అంతర్జాతీయ సహకారాన్ని విస్తృతం చేసేందుకు ఆయన మూడు కీలక సిఫార్సులను ప్రతిపాదించారు. ద్వైపాక్షిక పెట్టుబడులను సులభతరం చేయడం, సాంకేతిక సహకారాన్ని బలోపేతం చేయడం, పరస్పర విశ్వాసాన్ని నిర్మించి, నిలబెట్టుకోవడం అత్యంత ముఖ్యమని ఆయన పేర్కొన్నారు.ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో భారతదేశ ప్రగతి గాథ విశ్వాసం, పారదర్శకత, ఆవిష్కరణలు, సమ్మిళిత వృద్ధి అనే స్తంభాలపై నిర్మితమైందని గోయల్ కొనియాడారు. ప్రతి రాష్ట్రం అభివృద్ధి చెందుతూ, ప్రతి పౌరుడు ఉన్నత జీవన ప్రమాణాలను పొందేలా, భారత్‌ను ఒక అభివృద్ధి చెందిన, సంపన్న దేశంగా చూడాలన్నదే తమ ఆకాంక్ష అని స్పష్టం చేశారు. దార్శనిక నాయకత్వం కింద విశాఖపట్నం గొప్ప వారసత్వం, ఆధునిక ఆవిష్కరణలతో కూడిన ప్రపంచ వాణిజ్య కేంద్రంగా అవతరించిందని, ఇది భారతదేశ వృద్ధి కథను ప్రపంచంతో అనుసంధానిస్తోందని ప్రశంసించారు. పారదర్శక పాలన, దీర్ఘకాలిక భాగస్వామ్యాలను ప్రోత్సహించే విధానాల ద్వారా విశ్వాసాన్ని పెంపొందించుకోవాలని ఆయన సూచించారు.

## ప్రజలు అద్భుత తీర్పు ఇచ్చారన్న మోదీ

బీహార్ ఎన్నికల్లో ఎన్డీయే కూటమి విజయం సాధించడంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 'ఎక్స్' వేదికగా స్పందించారు. రాష్ట్ర ప్రజలు అద్భుతమైన తీర్పు ఇచ్చారని ప్రధానమంత్రి మోదీ పేర్కొన్నారు. బీహార్‌లో సుపరిపాలన, అభివృద్ధి గెలిపించాయని అన్నారు. బీహార్ అభివృద్ధికి నూతన సంకల్పంతో పని చేసేందుకు ఈ చారిత్రక విజయం మరింత శక్తినిస్తుందని అన్నారు.సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్' వేదికగా ప్రధాని మోదీ తన సందేశాన్ని పంచుకున్నారు. సుపరిపాలన విజయం సాధించింది. అభివృద్ధి విజయం సాధించింది. ప్రజా సంక్షేమ స్ఫూర్తి విజయం సాధించింది. సామాజిక న్యాయం విజయం సాధించింది అని ఆయన పేర్కొన్నారు. రాబోయే కాలంలో బీహార్ అభివృద్ధి కోసం మరింత చురుకుగా పనిచేస్తాం. రాష్ట్ర మౌలిక సదుపాయాలకు, సంస్కృతికి కొత్త గుర్తింపును అందిస్తాం. ఇక్కడి యువ శక్తి, మహిళా శక్తికి ఉజ్వల భవిష్యత్తు కోసం తగిన అవకాశాలు కల్పిస్తామని భరోసా ఇస్తున్నాను అని మోదీ తెలిపారు.ఎన్డీయేకు ఈ చారిత్రక విజయాన్ని అందించిన బీహార్ ప్రజలకు ప్రధాని మోదీ ప్రగాఢ కృతజ్ఞతలు తెలిపారు. ఈ ప్రజా తీర్పు, ప్రజలకు సేవ చేయడానికి, బీహార్ కోసం కొత్త సంకల్పంతో పనిచేయడానికి తమకు మరింత శక్తినిస్తుందని అన్నారు. ఈ విజయం వెనుక ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ కృషి ఎంతో ఉందని ప్రశంసించారు. "ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ జీకి, ఎన్డీయే కుటుంబ సహచరులైన చిరాగ్ పాశ్వాన్ జీ, జితన్ రామ్ మాంఝీ జీ, ఉపేంద్ర కుష్వాహా జీలకు ఈ అద్భుత విజయానికి నా హృదయపూర్వక అభినందనలు" అని ఆయన పేర్కొన్నారు.అదేవిధంగా, ప్రతిపక్షాలు ప్రచారం చేసిన ప్రతీ అబద్ధాన్ని గట్టిగా తిప్పికొడుతూ, తమ అభివృద్ధి అజెండాను ప్రజల్లోకి తీసుకెళ్లిన ఎన్డీయే కార్యకర్తల అవిశ్రాంత శ్రమ వల్లే ఈ విజయం సాధ్యమైందని మోదీ అన్నారు. ప్రతి కార్యకర్తను హృదయపూర్వకంగా అభినందిస్తున్నట్లు తెలిపారు.

Published by katikala Vara Prasad. Owned by katikala Vara Prasad. Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006.published at D.no465 Le out no2 .H.NO. 1-94, NEKUNAMPURAM, POKUR, PRAKASAM, ANDHRA PRADESH - 523113.. Editor. Katikala Vara Prasad.RNI APTEL/25/A2843. Ph:9849707349 . email:kvp6858@gmail.com.